# తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం

## మహబూబ్‌నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్‌రెడ్డి

కోస్గి, నవంబర్ 26 : తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మహబూబ్‌నగర్ ఎంపీ మన్నే శ్రీని వాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 4వార్డులో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారం ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను పట్టించుకొలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం చేసిన నోట్ల రద్దు దేశం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందన్నారు.కారు గుర్తుకు ఓటు వేసి పట్నం నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డిని కొడంగల్ ప్రజలు ఓడించి బుద్ధి చెబుతారని అన్నా రు. రేవంత్‌రెడ్డి గ్రామాల్లో తిరగకుండా ప్రచారం నిర్వ హించకుండా ఫొటో పెట్టుకొని ఓట్లు అడిగితే ఎలా వేస్తారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మ్యకల రాజేశ్, కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి , గంగి రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సంపల్లిలో ఎమ్మెల్యే మాట్లాడుతుంటే కాంగ్రెస్ నాయకులు సౌండ్ బాక్సలను ఏర్పాటు చేసి అంతరాయం కలిగించారు. కాంగ్రెస్ నాయకులకు పోలీస్ అనుమతులు ఉన్నాయా అని సీఐ జనార్దన్ ప్రశ్నించగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో సౌండ్‌ను నిలిపివేసి అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు.



సమావేశంలో మట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్‌రెడ్డి

## మనుమడా..మీ నాయన కష్టం ఫలిస్తుంది..



కొడంగల్, నవంబర్ 26: మండలంలోని పర్సాపూర్ గ్రామంలో ఆదివా రం ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తనయుడు హితీశఖరెడ్డి నిర్వహించిన ప్రచారంలో వృద్ధురాలు స్పందించి.. మనుమడా మీ నాయన కష్టం తప్పక ఫలిస్తుంది. మళ్లీ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం అని చెప్పారు. హితీశ్ మాట్లా డుతూ అవ్వా..బాగున్నావా.. పెన్షన్ వస్తుందా.. ఎంత వస్తుంది.. ఎవరు ఇస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ సార్ మమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకొంటుండని, మళ్లీ పెన్షన్, రైతుబంధు పెంచి ఇస్తామన్నాడని, బీఆర్ఎస్ పార్టీని కాపాడుకొంటామని అవ్వ తెలిపింది.

## రేపు దేవర్‌ఫస్లవాద్‌లో మంత్రి ప్రచారం

దౌల్తాబాద్, నవంబర్ 26: ఎన్నికల ప్రచారంలో భాగంగా దౌల్తాబాద్ మండలానికి సోమవారం రాష్ట్ర గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పట్నంనరేందర్‌రెడ్డి రానున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుకావాలని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఉధృతంగా ఇంటింటి ప్రచారం


కొడంగల్, నవంబర్ 26: కొడంగల్ ఎమ్మెల్యేగా పట్నం నరేం దర్‌రెడ్డిని గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే తనయుడు హితీశ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని పర్సాపూర్ గ్రామంలో సర్పంచ్ సయ్యద్ అంజద్‌తో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలిసి బీఆర్ఎస్ పథకాలను, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో, ఎమ్మెల్యే కృషితో నేడు కొడంగల్ రూపురేఖలు మారిపోయినట్లు పేర్కొన్నారు. నేడు నియోజక వర్గంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు తదితర సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే రైతుభీమా మాదిరిగా కుటుంబానికి కేసీఆర్ భీమా పథకం కింద రూ 5లక్షలు, మహిళలకు రూ. 3వేలు, రూ.400లకే గ్యాస్ సిలెండర్, రైతుబంధు రూ.16వేలు అసరా పింఛను రూ ఐదు వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించా లని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



బొంరాస్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బొంరాస్‌పేట: పోలింగ్ తేదీ సమీపిస్తున్నకొద్దీ బీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. ఆదివారం బొంరాస్‌పేటలో వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు ఖాజా మైనుద్దీన్, పార్టీ నాయకులు వాహబ్, సలాం, జగన్ యాదవ్ తదితరులు ప్రచారం చేశారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ప్రశాంత్ గౌడ్ తదితరులు

నవాబుపేట, నవంబర్26: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆది వారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మండల బీఆర్ ఎస్ నాయకులు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ అధికారికంగా రాజ్యాంగాన్ని ఆమోదిం చిందని నవాబుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ప్రశాం త్‌గౌడ్ అన్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు నాగి రెడ్డి మాట్లా డుతూ దళిత సామాజిక వర్గం ముందు కు పోవాలని సీఎం కేసీఆర్ అనేక రకాల సం క్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు జేశారని గుర్తుజేశారు. ప్రస్తు తం జరుగుతున్న ఎన్ని కల్లో బీఆర్ఎస్‌కు అం డగా నిలుద్దామన్నారు. ఈ కార్యక్ర మంలో పీఏసీఎస్ రాంరెడ్డి, సర్పం చులు రత్నం, లబ్యాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత లు న్యాలం ప్రకాశ్, కృష్ణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శివరాజ్ పాల్గొన్నారు.

**Format C-1**
**(for Candidate to publish in Newspapers, TV)**
**Declaration about criminal cases**
(As per the judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate: **PATNAM NARENDER REDDY H.No:1-24, MIRJAPUR VILLAGE, KOSGI MANDAL NARAYANPET DISTRICT-509339.**
Name of political party: **BHARAT RASHTRA SAMITHI**
Name of Election: **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**
*Name of Constituency: **72-KODANGAL**
I **PATNAM NARENDER REDDY** (name of candidate) a candidate for the abvoementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | CC No: 97/2023, Hon'ble Judical Magis-trate of First Class at Kosgi | FIR No. 194/2018, PS Kosgi, Kosgi Mandal, Narayanpet District, the then Mahaboobnagar District | -PENDING- | Sec.188,171(e), 171(h) of IPC and Secion 77 of RP Act 1951 Alleged offence relating to storing of cash during TSLA elections 2018 in relative's farm house |
| 2. | -NA- | FIR No: 147/2023 PS Maddur, Maddur Mandal, Narayanpet District | -PENDING- | Sec.448,323,504, 506 r/w 34 of IPC Alleged offence of trespassing and assulating |

(B)Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the electionconcerned in place of name of constituency.

**Sd/- Signature of Candidate**
**PATNAM NARENDER REDDY**